

7 లో..

దమ్మున్న నాయకుడు

## దొమ్మటి సాంబయ్య

- ఎంపీ అభ్యర్థిగా ఆయనకే అవకాశం
- పార్టీకి వీర విధేయుడిగా పేరు
- మెండుగా రాజకీయ అనుభవం
- సీఎం రేవంత్‌కు సన్నిహితుడిగా గుర్తింపు
- సీఈసీ పరిశీలనలో సాంబయ్య అభ్యర్థిత్వం


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 234 గురువారం | 21 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# ఎడతెగని ఉత్కంఠ



- వరంగల్ లోక్ సభ అభ్యర్థిపై ఎటూ తేల్చని కాంగ్రెస్, బీజేపీ
- ఆందోళనలో పార్టీ శ్రేణులు
- ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న ఆశావహులు
- ఎవరికి వారు టికెట్ తమకే అంటూ ప్రచారం
- అభ్యర్థుల ప్రకటనలో ముందున్న బీఆర్ఎస్
- కారు దిగిన నేతలకు బీజేపీ సీట్లు!

వివరాలు 2లో..

వరంగల్ లోక్ సభ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎడతెగని ఉత్కంఠ కొనసాగుతోంది. ఇప్పటికే భారత రాష్ట్ర సమితి తమ అభ్యర్థిని ప్రకటించి ముందు వరుసలో ఉండగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థి ఎంపిక మాత్రం కొలిక్కి రావడం లేదు. దీంతో రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తోంది. ఇప్పటికే పలువురి పేర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నా అధిష్ఠానం మాత్రం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్ష స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకొంది. లోక్ సభ ఎన్నికల్లో ఆశించిన మేర సీట్లు సాధించి కేంద్రంలో చక్రం తిప్పాలని చూస్తోంది. ఇదిలా ఉండగా సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి రెఫరెండంగా భావిస్తున్నారు. ఎన్నికల్లో కనీసం పది సీట్లైనా సాధించాలన్న కసితో ముందుకు సాగుతున్నారు. బీజేపీ సైతం దక్షిణాదిపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన వారికే బీజేపీ టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. - వరంగల్ వాయిస్, వరంగల్



8లో..

## అంగరంగ వైభవంగా నారసింహుడి కళ్యాణం

- పరవశించిన భక్తజనం
- పట్టు వస్త్రాలు సమర్పించిన కనుకుంట్ల వంశీయులు
- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు
- కోటంచ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ



8లో

## ఎర్రకోటను ముట్టడిస్తాం

చట్టసభల్లో బీసీ వాటా సాధిస్తాం..

బీసీ సంఘాల పిలుపు | 400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి

పార్లమెంటు ఎన్నికల తర్వాత యాత్ర పునఃప్రారంభం



2లో

## ఎన్ఈపీ రద్దు చేయాలి

భారత్ బచావో వైస్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్

# ఎడతెగని ఉత్కంఠ










**వరంగల్ లోక్ సభ అభ్యర్థిపై ఎటూ తేల్చని కాంగ్రెస్, బీజేపీ**

**ఆందోళనలో పార్టీ శ్రేణులు**

**ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న ఆశావహులు**

**ఎవరికి వారు టికెట్ తమకే అంటూ ప్రచారం**

**అభ్యర్థుల ప్రకటనలో ముందున్న బీఆర్ఎస్**

**కారు దిగిన నేతలకు బీజేపీ సీట్లు!**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ ఎస్, బీజేపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంటున్నాయి. గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాయి. కనీసం పది సీట్లకు పైనే విజయం సాధిస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు గెలుపు గుర్రాల వేటలో పడ్డాయి. అయితే ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా మాజీ మంత్రి, స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ప్రకటించి ముందు వరుసలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బీఆర్ ఎస్ పార్టీ ఇదే ఒరవడిని కొనసాగించింది. కాంగ్రెస్, బీజేపీల్లో మాత్రం ఇంకా కొలిక్కి రావడం లేదు.

### గెలుపు గుర్రాలపైనే దృష్టి..

లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. గెలుపు గుర్రాలపైనే దృష్టి సారించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపిక విషయంలో ఫ్లాష్ సర్వే నిర్వహించింది. ఎవరికి టికెట్ కేటాయించడంద్వారా విజయం సాధిస్తామన్న అంచనాకు వచ్చారు. బీజేపీ సైతం తెలంగాణలో పాగా వేసేందుకు పథకం రూపొందిస్తోంది. పబ్లిక్ ఫిగర్ లను గుర్తించే పనిలో పడ్డారు. పార్టీలో పలువురు సీనియర్ నేతలు టికెట్ ఆశిస్తున్నా బీఆర్ ఎస్ నుంచి వలస వచ్చిన వారికే టికెట్ కేటాయించే అవకాశం ఉన్నట్లు బీజేపీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

### కాంగ్రెస్‌లో కొనసాగుతున్న ఉత్కంఠ..

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల మలి జాబితాపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సామాజిక సమతుల్యత, ఆర్థిక పరిస్థితి, నేతలకు ఇచ్చిన హామీలు, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఈ నెల 19న సుదీర్ఘంగా చర్చించినా.. ఆరేడు సీట్లపై ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, భువనగిరి, హైదరాబాద్ సీట్లలో అభ్యర్థుల ఎంపిక పెండింగ్‌లో పడినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని సీట్లపైనా స్పష్టత వచ్చాకే అధిష్ఠానం రెండో జాబితాను ప్రకటిస్తుందా.. లేక స్పష్టత వచ్చిన సీట్లకు అభ్యర్థులను ప్రకటిస్తుందా అన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.

### ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు..

లోక్ సభ టికెట్ ఆశిస్తున్న పలువురు ఆశావహులు ఢిల్లీ చుట్టూ పచార్లు చేస్తున్నారు. పార్టీ ముఖ్య నేతలను కలుస్తూ టికెట్ తనకే కేటాయించాలంటూ అభ్యర్థిస్తున్నారు. ప్రజాబలం ఉన్న నేతలకు టికెట్ కేటాయించడం ద్వారా విజయావకాశాలు మెండుగా ఉంటాయని సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే పలువురికి టికెట్ల కేటాయింపు జరిగిందన్న ప్రచారం సాగుతోంది. వారి పేర్లు సోషన్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే అధిష్ఠానం మాత్రం ఇప్పటికీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించడంలేదు.

### ఆశావహులు వీరే..

అభ్యర్థుల ప్రకటనలో బీఆర్ఎస్ అందరికంటే ముందు వరుసలో ఉందని చెప్పవచ్చు. వరంగల్ లోక్ సభ అభ్యర్థిగా కడియం కావ్య, మహబూబాబాద్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి కవిత పేర్లను ఖరారు చేసింది. అదే విధంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలరాం నాయక్ పేరును మొదటి విడలతోనే ప్రకటించారు. అయితే కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థితోపాటు వరంగల్, మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థుల పేర్లు ఇప్పటికీ ఖరారు కాలేదు. బీఆర్ఎస్ నుంచి ఇటీవలే బీజేపీలో చేరిన మాజీ ఎంపి సీతారం నాయక్ పేరు మహబూబాబాద్‌కు ఖరారు చేసినట్లు ప్రచారం సాగుతోంది. వరంగల్ బీజేపీ టికెట్‌కు పలువురు పోటీ పడుతున్నా ప్రముఖంగా ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ వర్ధన్నపేట శాసన సభ్యుడు అరూరి రమేష్ తోపాటు మాజీ డీజీపీ కృష్ణ ప్రసాద్, దుబాసి వాసుదేవ్, రాజభద్రయ్య పేర్లు వినిపిస్తున్నాయి. అదే విధంగా వరంగల్ కాంగ్రెస్ ఆశిస్తున్న వారిలో దొమ్మటి సాంభయ్య ముందు వరుసలో ఉండగా బొడ్డు సునిత, శోభన్ కుమార్, పరంజ్యోతి, డాక్టర్ రాఘుమల్ల పరమేశ్వర్ పేర్లు వినిపిస్తున్నాయి.

### సీపీఎం ఆశలు..

వరంగల్ పార్లమెంట్ సీటుపై సీపీఎం బలంగా ఆశలు పెట్టుకుంది. దేశ వ్యాప్తంగా ఆ పార్టీతో ఉన్న పొత్తులో భాగంగా వరంగల్ లేదా ఖమ్మం స్థానంలో ఏదో ఒకటి తమకు కేటాయించాలంటూ సీపీఎం పట్టుబడుతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఏమి చేయాలో తెలియని అయోమయంలో పడింది. అయితే సీపీఎం నుంచి వరంగల్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. పొత్తులో భాగంగా వరంగల్ సీటును సీపీఎంకు కేటాయించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

## ఎన్ఈపీ రద్దు చేయాలి

**భారత్ బచావో వైస్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)-2020 ని రద్దుచేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని భారత్ బచావో జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. కేయూ బాటనీ విభాగంలో శ్రావణ్ అధ్యక్షతన జరిగిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యను దక్కకుండా చేయాలన్న కుట్రలో భాగంగానే వేల ఏళ్ళ నాటి మనుస్మృతిని అమలు చేయడం కోసం ఎన్ఈపి-2020 విద్యా విధానాన్ని పాలకులు తీసుకొచ్చారని ఆరోపించారు. విద్యార్థులంతా దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్ఈపి-2020 ని నిరసిస్తూ కార్య క్రమాలు చేపట్టాలన్నారు. మరో వక్తగా విచ్చేసిన రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగపు వెలుగులో జాతీయ విధానం-2020 లేదని, హక్కుల ముచ్చట కరువైందని, గొప్పనైన విలువ ఉన్న సామాజిక న్యాయమనే మాట అరవై ఆరు పేజీల ఎన్ఈపి-2020 పత్రంలో ఎక్కడా లేదన్నారు. అంతేగాకుండా డాక్టర్ బీఆర్.అంబెద్కర్, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలె, పెరియార్, నారాయణ గురు, పెరియార్ లాంటి మహనీయుల ఆలోచనల పరంపర లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వెంగల్ రెడ్డి, గణేష్, నాస్తిక్ శివ, సత్యం, ఉప్పుల శివ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## ఆరె కటిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆరె కటిక సేవా పరపతి సంఘం తృతీయ సర్వసభ్య సమావేశం నాగార్జున పరపతి సంఘం భవనంలో గోగికార్ రవీందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి టింగిలికార్ సురేశ్ కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. ముందుగా చత్రపతి శివాజి, దర్మవాద గురువులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నూతన కమిటీన ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా గోగికార్ రవీందర్, ఉపాధ్యక్షులుగా గోగికార్ రమేశ్, నామతబాద్ శివాజి, ప్రధాన కార్యదర్శిగా టింగిలికార్ సురేశ్, సహాయ కార్యదర్శులుగా గోగికార్ శ్యాం, నాగరాజు, కోశాధికారిగా నామతాబాద్కిషన్, ఆర్గనైజర్లుగా టింగిలికార్ సతీష్, మనోహర్, రాజు, నామతబాద్ రవి, కార్యవర్గ సభ్యులుగా గోగికార్ కిషోర్, అగల్దిటి గణేష్, వాన్కార్ రవి, టింగిలికార్ విజయ్, గోగికార్ వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన 15మంది సభ్యులతోపాటు ఆరు సంవత్సరాలు కష్టపడిన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పరంజ్యోతికే కాంగ్రెస్ టికెట్

**పరిశీలిస్తున్న అధిష్ఠానం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ను వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న డాక్టర్ జెఎస్ పరంజ్యోతి కలిశారు. తాను నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు తనకు రాజకీయాల పట్ల ఉన్న అపార అనుభవం దృష్ట్యా టికెట్ కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీలో కూడా డాక్టర్ జెఎస్ పరంజ్యోతి పేరును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్థానికుడు, విద్యావంతుడైన పరంజ్యోతికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే విజయం నల్లేరుమీద నడకే అవుతుందంటూ నిఘవర్గాల సైతం సమాచారం ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. అయితే పరంజ్యోతి టికెట్ కేటాయించే యోజనలో అధిష్టానం ఉన్నట్టుగా విశ్వసనీయవర్గాల సమాచారం. తనను కలిసిన డాక్టర్ జన్ను పరంజ్యోతికి తప్పకుండా న్యాయం చేస్తామని కేసి వేణుగోపాల్ హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## నీటిని పొదుపుగా వాడుకోండి

### కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్ లో పైపులైన్లతో తాగునీరు కొన్ని అనివార్య కారణాలతో రానప్పుడు ప్రజలు ఇబ్బందులు పడకుండా కొంత మేరకు బోరింగ్ నీరు ఉపయోగపడతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. వేసవి కాలంలో మంచినీటి కొరత ఏర్పడుతున్నందున నల్లల ద్వారా వచ్చు నీటిని పొదుపుగా వాడుకోవాలని, పైపుల ద్వారా వచ్చు నీటిని ఇష్టం వచ్చినట్లు వృథా చేస్తున్నారని అన్నారు. నీరు వృథా పోకుండా యజమానులు నల్లాలు అమర్చుకోవాలని కోరారు. డివిజన్ లోని నాననీయతోటలోని మైసమ్మ గుడి ముందు ఉర్సు హరిజనవాడలో రిపేరుకు వచ్చిన బోరింగులను సిబ్బందిచే మరమ్మతులు చేయించారు. సిబ్బంది చేస్తున్న రిపేర్ పనులను కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు.

## కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

### మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, యండీటీ మందులతో పూర్తిగా నివారించవచ్చునని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ మండల పరిధిలోని అనేపురం, జోగియా తండాలను సందర్శించి అనుమానితులను పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఇది అతి సామాన్య మైన వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధి మైకో బాక్టీరియంలెప్రీ అనే సూక్ష్మ క్రిమి వల్ల సంక్రమిస్తుంది. కుష్టు ముఖ్యంగా నరాలకు, చర్మానికి సోకుతుంది. ఈ వ్యాధి వంశ పారంపర్యంగా వచ్చే వ్యాధి కాదు. ఎవరికైనా రావచ్చున్నారు.. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే మల్టిడ్రగ్ థెరపీ(యండీటీ) బహుళ ఔవుషధ చికిత్సతో ఆరు( 6) నుంచి 12 నెలలలో నూటికి నూరు శాతం నయం చేయవచ్చున్నారు. గ్రామాలల్లో ఈ నెల 11 నుంచి జరుగుతున్న కుష్టు వ్యాధి గుర్తింపు ఇంటింటి సర్వే చేస్తున్నందున ప్రజలు సహకరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో 2027 నాటికి లెప్రసీ ఫ్రీ ఇండియా చేయాలనే పట్టుదలతో ముందుకు వెళుతున్నామనీ, గాంధీజీ కలలు కన్న విధంగా కుష్టు రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, పీఎంఓఓ, క్రిష్ణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆఫీస్ సబార్డినేట్స్ కార్యవర్గం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బల్దియా కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడేను బల్దియాకు చెందిన ఆఫీస్ సబార్డినేట్స్ కార్యవర్గ సభ్యులు గురువారం ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి మోరే రమేష్, సురేష్, రాజు, కళ్యాణ్ ఉన్నారు.

# కనీస వేతనాల జీవోలను సవరించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిస్టిక్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ అధికారి రమేష్ కు కనీస వేతనాల జీవోను సవరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కు 1948 కనీస వేతనాల చట్టం ఆధారంగా కనీస వేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసింది. 2024 మార్చి 31లోపు అభ్యంతరాలు సూచనలు తెలియజేయమని కార్మిక సంఘాలకు జీవోలను పంపారు. జీవోలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచలేదని, నిర్ణయం కార్మికుల కడుపులు కొట్టే విధంగా యజమానుల బొజ్జలు నింపే విధంగా ఉందన్నారు. కార్మికులకు కనీస వేతన అవసరాలకు అనుగుణంగా పరిగణలోకి తీసుకోలేదని ఆరోపించారు. కార్మిక సంఘాల డిమాండ్లను పక్కనపెట్టి కనీస వేతనాల సలమండలి 2024-20 23 సూచనలు పట్టించుకోలేదని, యాజమాన్యాల సంఘాలకు తలొగ్గినట్లుగా ఉందని మండిపడ్డారు. పాత జీవో మూల వేతనాన్నిపెరిగిన డీఏ పాయింట్ల రేట్లు కలిపి కొత్త మూల వేతనం నిర్ణయించింది. దీనివల్ల కార్మికుల వేతనాలు ఏమాత్రం పెరగపోగా పెరిగిన ధనలకు ప్రకారంగా చూస్తే ఇంకా బాగా తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా జడ్జిమెంట్ ప్రకారంగా శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.26000 తగ్గకుండా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కార్మికుల బాధలు, కష్టాలను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోలను సవరించి కార్మికులను ఆదుకోవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణం గుమాస్తాల సంఘం నాయకుడు ఎస్కే మహబూబ్, రాఘవులు, పెండెం కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు సెక్టార్ అంగన్వాడీ సూపర్ వైజర్ శోభా అన్నారు. గురువారం తొర్రూరు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటో సెంటర్ లో పోషణ్ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పాలు, గుడ్లు పౌష్టికాహారం, బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు, పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజ సుకన్య, అంగన్వాడీ టీచర్లు లలిత, సాంబలక్ష్మి, ఫిరోజా, ప్రమీల, వైద్య సిబ్బంది వెన్నెల, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలను కాపాడొచ్చు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తలసేమియా బాధితులను కాపాడేందుకు గాజుల రాఘవ కృష్ణ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన వరంగల్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించినారు. తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్త దాన శిబిరం ఏర్పాటుచేసిన గాజుల రాఘవ కృష్ణకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ రక్తదాన శిబిరం లో రెడ్ క్రాస్ జీవితకాల సభ్యుడు రడం కృష్ణమూర్తి, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా. మొహమ్మద్ తహర్ మసూద్ రెడ్ క్రాస్ సిబ్బంది ఎ. సురేష్, జి. శ్రీనివాస్, గుల్లెపెల్లి శివ కుమార్, పవన్, వాహిని, రక్తదాతలు యాకయ్య, ప్రవీణ్, శివ ప్రసాద్, రాంబాబు, రాజ్‌కుమార్, దేవేందర్, సన్నీవర్ధన్ పాల్గొన్నారు.

# పేద పద్మశాలి విద్యార్థులకు ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం జరిగిన పద్మశాలి ఉద్యోగుల సమావేశంలో ఇద్దరు పేద పద్మశాలి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందచేశారు. పద్మశాలి ఉద్యోగుల నుంచి విరాళాలు సేకరించి ఈ ఆర్థిక సహాయం చేసినట్లు అధ్యక్షుడు కోడం రవిప్రకాష్ తెలిపారు. కమలాపురం గ్రామానికి చెందిన గోడసు కార్తీక్ జయ నర్సింగ్ కళాశాలలో ఎంఎల్ టీ మొదటి సంవత్సరం చదువుకు సంబంధించిన ఫీజు రూ.35000లతో పాటు ఇతర ఖర్చులకు రూ.5000, మొత్తం రూ. 40,000లు అందజేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ గ్రూప్ 1,2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పరకాల పట్టణానికి చెందిన మేరుగు జ్యోతికి వారి ప్రిపరేషన్ కోసం రూ.40,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ అధ్యక్షుడు కోడం రవిప్రకాష్ అధ్యక్షత వహించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడంలో సహకరించిన కుల బంధువులకు, దాతలకు నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు. ఈ ఇరువురు పేద విద్యార్థులకు భవిష్యత్తులో కూడా అండగా ఉండాలని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మదేవ్, అసోసియేషన్ అధ్యక్షుడు కుసుమ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తాటి దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిందం లింగమూర్తి, గుర్రపు రాజమౌళి, సిరిమల్ల లింగమూర్తి, నల్ల మాధవి, సిరిపురం శేఖర్, చింతకింది శ్రీనివాస్, మాటేటి శివప్రసాద్, కూచన రాజు, దేవులపల్లి సాయిరాజ్, కందగట్ల రమాకాంత్, బూర తిరుపతయ్య, బూర రజిత, మంత్రి సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు యాక్షన్ ప్లాన్

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని (461) గ్రామపంచాయతీ, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న తాగునీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా (461) గ్రామ పంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలని, అందుకోసం సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారు. తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలన్నారు. నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు, తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డీపీవో హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, శాంత కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహ స్వామి, బాలరాజు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వాజేడు మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అందించే సేవలపై డాక్టర్ మహేందర్ వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిని అందులో అత్యవసర మందుల నిల్వలను లభ్యంగా ఉన్నాయా పరిశీలించారు. తదుపరి ఫిమేల్ వార్డును సందర్శిచి, రోగులు అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న వారితో ఆసుపత్రిలో అందిస్తున్నసేవల గురించి ఆరా తీశారు. ఈ సమయంలో ఒక గర్భిణీ స్త్రీ కూడా కాన్పు కు వార్డులో చికిత్సలో ఉన్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్ ను సందర్శించి, ఫార్మసీలో మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, అత్యవసరమైన డ్రగ్స్ ను సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి సమకూర్చుకోవాలని , మందుల కొరత రాకుండా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాస్ కాపీ జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సూపర్ వైజర్ కోటిరెడ్డి, ఫార్మసిస్ట్ మనీషా, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ రజిని, వైద్య సిబ్బంది ఉన్నారు.

## తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా పల్స్-24 వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజీలో సాంస్కృతిక ఉత్సవం పల్స్-24 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఆర్ఆర్ సినిమా నాటు నాటు పాట ఫేమ్ యాసీన్ నిజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ నచ్చిన పనిని పట్టుదలతో కృషి చేస్తే విజయం దానంతట అదే లభిస్తుందని తెలిపారు. సుమారు గంటపాటు నిర్విరామంగా యాసీన్ నిజర్ తన సినిమాలలో పాడిన సుమారు 800 పైన పాడిన పాటల నుంచి కొన్ని పాటలు పాడి అందర్నీ అలరించారు. అనంతరం తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి యాసీన్ నిజర్ రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ దొంగల అరెస్టు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దొంగలను పట్టుకున్న పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పట్టుబడిన వారిలో ఐదుగురు స్నేహితులు బండారి అనిల్ కుమార్, మాటూరి అరవింద్, సరి గొప్పుల సాయి తేజ, కమలాపురం హరీష్ తో పాటు ఒక బాల నేరస్థుడు ఉన్నట్లు తెలిపారు. జల్సాలకు, తాగుడుకు అలవాటు పడి సెల్ఫ్ డ్రైవింగ్ కారులను కిరాయికి తీసుకొని రాత్రి వేళలో పరకాల, ఇల్లంతకుంట, జమ్మికుంట, మొగుళ్లపల్లి పరిసర ప్రాంతాలలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్ లను దొంగలించి అందులో కాపర్ వైర్ ను వేరు చేసి అమ్ముకొని ఆ డబ్బులతో జల్సా చేసేవారని చెప్పారు. గురువారం తమ దగ్గర ఉన్న కాపర్ వైరును అమ్మేందుకు రెండు కార్లలో వెళుతుండగా పరకాల పోలీసులు చాకచక్యంగా నడికూడ చౌరస్తాలో పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి రెండు కార్లు, రూ.41,000, నాలుగు సెల్ ఫోన్లు, 11 మోటర్లు, 57 కేజీలను కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నట్లు, వీటి మొత్తం విలువ రూ.14, 19,400 ఉంటుందని వెల్లడించారు. పరకాల సీఐ రవిరాజు, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ టి.భాస్కర్, జి.కృష్ణ కుమార్, డి. దేవేందర్, డి.నాగరాజు, కె.నాగరాజు, వి.భాస్కర్, హోంగార్డ్స్ సుధాకర్, రామన్న, రవీందర్ లను డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అభినందించారు.

## చెక్ పోస్ట్ తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ సర్వేలెన్సు టీం (ఎస్ఎస్ టీ) చెక్ పోస్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీలను గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వాహనాల తనిఖీలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చెక్ పోస్ట్ కు నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

## పర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం

### హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందామని హనుమకొండ ఏసీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు రంజాన్ పవిత్ర మాసాన్నిపురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్నిసుబేదారి స్వాగత్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. హనుమకొండ డివిజన్ పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్న ఈ సమావేశానికి హనుమకొండ ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై అన్ని మతాల వారు ముందుకు రావాలన్నారు. సంతోషాల నడుమ మనం పండుగులను జరుపుకుందామని, ముఖ్యంగా పోలీసుల సూచనలను తప్పక పాటించాలని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబేదారి, హనుమకొండ, కేయూ పోలీస్ స్టేషన్ల ఇన్ స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సతీష్, సంజీవ్ తో పాటు అన్ని మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ముంచిందే బీఆర్ఎస్, బీజేపీలు

### జంగా రాఘవ రెడ్డి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టం పై అంచనా వేయాలని అధికారులను ఆదేశించారని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్, గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన కాజీపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్-బీజేపీ ప్రభుత్వాలు పదేళ్లపాటు అస్తవ్యస్త విధానాలతో రైతాంగం నడ్డి విరిచారాని జంగా మండిపడ్డారు. గతంలో పదేళ్లుగా ఏనాడు రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కల్వకుంట్ల తారకరామారావు, హరీష్ రావు, దయాకర్ రావు ఇవాళ రాష్ట్రంలో తిరుగుతూ రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. 14 వందల మంది బిడ్డలు త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో పదేళ్లు కన్ను మిన్ను కనకుండా ప్రజలను దోచుకొని ఆస్తుల సంపాదించి కులికిన బీఆర్ఎస్ నేతలు నేడు పార్లమెంట్ ఎన్నికల కోసం డ్రామాలు మొదలెట్టారని జంగా మండిపడ్డారు. గతంలో తాను డీసీసీబీ చైర్మన్ గా జిల్లాలో రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ, డ్రిఫ్,ఇరిగేషన్ కు, క్రాప్ లోన్లు, ఇతర రుణాల సహాయం అందించి ఆదుకున్న విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు. దయాకరరావు నీకు అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా రైతులకు అన్యాయం జరుగుతుందని పెడబొబ్బలు పెడుతున్నావని ఫైరయ్యారు. రైతు అభివృద్ధి పై, కాంగ్రెస్ ప్రభుత్వాల చిత్తశుద్ధిపై చర్చ సిద్ధమా..? పాలకుర్తి నడిగడ్డ కు వస్తావా..? నీ పర్వతగిరికి రమ్మంటావా.? లేదా హనుమకొండ కాళోజీ సెంటర్ వద్ద బహిరంగ చర్చకు వస్తావా.. మీ పార్టీ వస్తుందా అని జంగా సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ లో దయాకరరావు తప్పకుండా జైలు కు పోతాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయానికి తప్పిన పెను ప్రమాదం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ మున్సిపల్ కార్యాలయానికి పెను ప్రమాదం తప్పింది. మరిపెడ పట్టణంలో గురువారం గాలి బాగా వీచడంతో విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి అంటుకొని మంటలు చెలరేగి చెట్లకు అంటుకోవడంతో మున్సిపల్ కార్యాలయం వెనుక గోడ దగ్గర వరకు మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగలు అలుముకోవడంతో కార్యాలయ సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వ్యాపించిన మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మున్సిపల్ కార్యాలయంలోకి మంటలు వ్యాపిస్తే తీవ్ర నష్టం జరిగేదని సిబ్బంది తెలిపారు. సకాలంలో చేరి మంటలు అర్పిన అగ్నిమాపక సిబ్బంది రఘుపాల్ రెడ్డి, రాజు, లక్ష్మీరాం, పాష లు స్థానిక ప్రజలు అభినందించారు.

## దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పండ్ల దుకాణంలో దొంగతనం చేసిన వ్యక్తిని కాజీపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కాజీపేట, విష్ణుపురి చెందిన గొర్రె నాగరాజు అనే వ్యక్తి కాజీపేట పోలీస్ స్టేషన్ లో తన ఫ్రూట్ షాప్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి తన మామయ్య బాబురావును ఏమార్చి గల్లా పెట్టెలోని రూ.1250లను దొంగలించాడని ఫిర్యాదు చేశారు. కాజీపేట ఇన్స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా బుధవారం రికార్డ్ అయిన సిసిటీవీ ఫుటేజీలో ఉన్న వ్యక్తి కడిపికొండ బ్రిడ్జి వద్ద పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా చిక్కాడు. దీంతో అతడిని విచారించగా తన పేరు సయ్యద్ యాకూబ్ మోహి ఉద్దీన్ ఖాద్రీ అలియాస్ యాకుబ్ పాషా, పుప్పాలగుట్ట, చింతల్, వరంగల్ అని తెలిపాడు. రెండు రోజుల క్రితం జూబ్లీ మార్కెట్, బాపూజీ నగర్ లో తిరుగుతుండగా పండ్ల షాపు వద్ద గల్లా పెట్టలోని డబ్బులను దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసుల అతని మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని,నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామన్నారు. ఈకేసును ఛేదించిన వై.సుధాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుల్స్ భాస్కర్, విష్ణులను ఏసీపీ కాజీపేట తిరుమలరావు అభినందించడం జరిగిందన్నారు.

## వైద్యాధికారులతో సమీక్ష సమావేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షతలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్ లో జిల్లాలోని వైద్యాధికారులతో పల్లె దవాఖనా డాక్టర్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ పోలిక్ యాసిడ్ గోలీలు అందించి, వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేటట్లు మానసికంగా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుండేటట్లు అవగాహన కల్పించాలని తెలిపారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుందర్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు టీబీ పైన అవగాహన పెంచుకొని, వారికి టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకొనేలా చేయాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధులు అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధులపై 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందించే ఉచిత సేవలను వినియోగించుకొవాలన్నారు. డాక్టర్ ప్రకాష్ జిల్లా ఇమినైజేషన్ అధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల వయసు వరకు వారికి అందించవలసిన వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాలను సమయానుకూలంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మేమెంతో మాకంతా..

### బీసీ దళపతి
### డాక్టర్ పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, జనగామ :** చట్టసభల్లో అరవై శాతం పైగా ఉన్న బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనని, ఆ క్రమంలో ప్రతి బీసీ బిడ్డ నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా జన గణనలో కుల గణన చేపట్టాలని భారత దేశ వ్యాప్త ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఇప్పటివరకు తొమ్మిది రాష్ట్రాలను తిరిగి సుమారు 20 లక్షల ఉత్తరాలను చేరవేశామని పరికిపండ్ల అశోక్ తెలిపారు. బుధవారం రాత్రి జనగామ జిల్లా ఖిలాషాపూర్ లో బీసీ మాహా పాదయాత్ర విరామ సభలో డా.అశోక్ పాల్గొని మాట్లాడారు. మార్చి 1న మహబూబ్ నగర్ జిల్లా మిరుగొన్ పల్లి గ్రామం వీరుడు పండుగ సాయన్న విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన చట్టసభల్లో బీసీ వాటా కోసం తెలంగాణలో 400 కిలోమీటర్ల యాత్ర కొనసాగుతుందని, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ల సారథ్యంలో ఇరవై రోజుల క్రితం ప్రారంభమై కొనసాగుతున్న ఈ యాత్ర బుధవారం రాత్రి జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన విరామ సదస్సులో డా: అశోక్ కులగణ న సాధన సమితి పక్షాన పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా సమాజ హితం కోసం ఎన్నో సేవలు చేస్తున్న బీసీలు దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో అసువులు బాసి త్యాగాలు చేశారన్నారు. అలాంటి బీసీలకు నేడు అధికారం లేక, ఆత్మగౌరవం లేక, బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అది నిజమైన గణతంత్రం అవుతుందన్నారు. ఈ యాత్రలో వీరులు సిరిపురం యాదయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, ఉ.సా, శ్రీకాంతాచారి, మారోజు వీరన్న, బి.నరసింహారెడ్డి, ఠానూ నాయక్, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ ఖిలాషా పూర్ చేరుకుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఈ మహా పాదయాత్రను మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న కోట ఖిలాషాపూర్ లో బుధవారం విరామ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీసీ మహా పాదయాత్ర ఖిలాషాపూర్ నుంచి తిరిగి ప్రారంభమై ఢిల్లీ లాల్ ఖిలా వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్, నాయకులు ఎర్ర శ్రీహరి గౌడ్, బొల్లం లింగమూర్తి, సింగారపు అరుణ, గడిపెపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీనివాస్, చెన్న శ్రావణ్ కుమార్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, సుజాత, సూరారపు రమాదేవి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, పంతుల మల్లయ్య, కలాల్ నర్మిహులు, వీరమని, మహేష్, దిడ్డి విష్ణుమూర్తి, కాల్వ మధుబాబు, తాడిచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల నవీన్ రాజుకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నేత గోపాల నవీన్ రాజును వారి స్వగృహంలో గురువారం 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, పుష్ప గుచ్ఛంతో పాటు శాలువాతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. కలిసిన వారిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎలగొండ ప్రవీణ్, కట్కూరి రవి, సిలువేరు ప్రవీణ్, జన్నునరసయ్య, ఇంద మనోజ్, ఎకుల రాజు పాల్గొన్నారు.

## రుద్రారం చెరువుకు మరమ్మతు చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రుద్రారం ఊర చెరువుకు గండి పడగా ఇప్పటి వరకు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని చెరువు పట్టాదారులైన రామినేని కుటుంబ సభ్యులు గురువారం మంత్రి శ్రీధర్ బాబును కలిసి చెరువు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. సమస్య పై స్పందించిన మంత్రి వచ్చే నెల రోజుల లోపు చెరువు మరమ్మతు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామినేని వెంకటేశ్వర రావు, ఫణి రాజరావు, ప్రభాకర్ రావు, భయంకర రావు, విజయ రాజా రావు, తదితరులు పాల్గొన్నారు.

## అరూరికి అభినందనల వెల్లువ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల బీజేపీలో చేరిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్ కుహనుమకొండలోని వారి నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురావేయాలని, వర్ధన్నపేట నియోజకవర్గంలోని తనను నమ్ముకున్న కార్యకర్తలను, నాయకులను, బీజేపీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్ళి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం ఆయన అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

# ముందస్తు చికిత్సతో కుష్టు వ్యాధి నివారణ సాధ్యం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు సర్వేలో భాగంగా గురువారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణం కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని తెలిపారు. ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలం చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారినిప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సెంటర్ ను తనిఖీ చేసి పల్లె దవాఖాన వైద్యాధికారికి తగు సూచనలు తెలుపుతూ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలను 12 వారాలలోపు నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరము ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని, స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి గాని రిఫర్ చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రవీందర్ రావు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సీహెచ్ఓ కృష్ణార్జున రావు, ఇంచార్జి పీహెచ్ఎన్ మంగమ్మ, గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి, ఎన్సీడీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర రాజు, శ్రీనివాస్, పురుషోత్తం, పర్యవేక్షకురాలు రత్నకుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సామాజిక తనిఖీ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022-23లో జరిగిన అభివృద్ధి పనులపై సాట్ వారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా తొరూరు మండలం అమ్మాపురం గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులలో భాగంగా కూలీలకు గాను, రూ.9,19,216లు, మెటీరియల్ ఖర్చులకు గాను రూ. 3,20,573లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు, మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బీఆర్పీ వేల్పుల యాకయ్య తెలిపారు. అమ్మాపురం గ్రామంలోని శ్రీరాములకుంటలో జరిగిన రేగడి పూడిక తీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతీ కార్యదర్శి శ్రావణి సమక్షంలో బీఆర్పీ యాకయ్య పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీలించిన అనంతరం కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఎస్ఏ కుర్ర సాత్విక్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయండి

### ఎన్‌పీఓకు గ్రామస్తుల వినతి



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని జవత్రాలపల్లి స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం గ్రామస్తులు అందజేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ జవంత్రాలపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. అలాగే ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాల సందర్భంగా గ్రామంలోని మహిళలు సంతోషంగా ఆడుకునే స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని, దానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇంతకు ముందున్న తాసిల్దార్ నారాయణస్వామి బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేసినప్పుడు అక్కడ వేసిన గుడిసెలు తొలగించి మహిళలకు బతుకమ్మ స్థలాన్ని ఏర్పాటు చేశారు. కానీ. మళ్లీ అదే స్థలంలో ఎలక్షన్ కోడ్ పడడం వల్ల ఏమీ చేయరనుకొని బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బతుకమ్మ స్థలాన్ని కాపాడాలని, గ్రామ అభివృద్ధికి గ్రామంలో ఉన్న ప్రజలందరూ కృషి చేయాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

# ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలి

### సినీనటి అనసూయ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వ్యక్తిగత అవసరాలు, ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశం వెళ్లే వారు నిత్యం రైలు ప్రయాణం చేసే వారు ఒకటి లేదా రెండు జనరల్ బోగీలో ప్రయాణం చేయడం ఎంతో ఇబ్బందితో కూడుకొన్నదని సినీ నటి అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు రజాకార్ డైరెక్టర్, సంగీత దర్శకులతో కలిసి మానుకోట లక్ష్మి థియేటర్ కు వచ్చిన అనసూయ అయిదు సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, సుఖమయ ప్రయాణం కోసం ప్రతి రైలుకు ఐదు సాధారణ బోగీల ఏర్పాటు చేయుటకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రైలులో ఐదు జనరల్ బోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా తయారుచేసిన పోస్టర్లు బ్యానర్లను సినీనటి అనసూయ ఆవిష్కరించి కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ థియేటర్ యాజమాన్యం డాక్టర్ రంజిత్ రెడ్డి, రజాకార్ డైరెక్టర్ యాట సత్యనారాయణ, సంగీత దర్శకుడు బయ్యారం వాసి విక్కి, క్యారెక్టర్ ఆర్టిస్టు శివంలతో పాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజతో కలిసి తాగునీటి సరఫరాపై గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి సమస్య ఉన్నా గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, రాబోయే మూడు నెలలలో గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయాలని, అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించాలని, అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని , గ్రామాలలో ఉండే బోర్ వెల్స్ , హ్యాండ్ పంప్స్ పనితీరు పరిశీలించాలన్నారు. పనిచేయని బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ ను మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలని నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ధర్మవరంలోని వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులలో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఏప్రిల్ 25లోపు పూర్తి చేసి, వాటర్ ట్యాంకు నుంచి నీటి సరఫరా జరగాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎన్పీడీసీఎల్ డీఈ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, డీసీఓ సర్దార్ సింఘ్, ఎంపీడీఓ విజయ, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు కేంద్ర బలగాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండని, సి-విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్ చేయచ్చని, యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లాలో జరుగబోయే ఎంపీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. మహబూబాబాద్ టౌన్ తహసీల్దార్ ఆఫీస్ సెంటర్ నుంచి అండర్ బ్రిడ్జి మీదుగా మదర్ థెరిస్సా విగ్రహం, బస్సు స్టేషన్, జింకల సెంటర్, అయ్యప్ప టెంపుల్, మీదుగా తిరిగి తహసీల్దార్ ఆఫీస్ సెంటర్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాల అధికారులతో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ జోగుల చెన్నైయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో కలసి కవాతు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని, త్వరలో మరిన్ని బలగాల వస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 1783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కవాతు అనంతరం పారామిలిటరీ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని, పారామిలిటరి దళాల అధికారులకు ఎన్నికలకు సంబంధించి సూచనలు చేశారు.



# దమ్మున్న నాయకుడు దొమ్మాటి సాంబయ్య

- గడ్డం కేశవమూర్తి

## ఎంపీ అభ్యర్థిగా ఆయనకే అవకాశం
## పార్టీకి వీర విధేయుడిగా పేరు
## మెండుగా రాజకీయ అనుభవం
## సీఎం రేవంత్‌కు సన్నిహితుడిగా గుర్తింపు
## సీఈసీ పరిశీలనలో సాంబయ్య అభ్యర్థిత్వం





**వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్‌పై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు తెరపడనుంది. విశ్వసనీయ సమాచారం మేరకు పార్టీ అభ్యర్థిగా సీనియర్ నేత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పేరును అధిష్ఠానం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రకటనే తరువాయి అనే సమాచారం వినిపిస్తోంది. ఈనెల 28న ఏఐసీసీ నుంచి అధికారికంగా ప్రకటన రానున్నట్లు సమాచారం. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం తీవ్రంగా పోటి నెలకొన్న క్రమంలో అధిష్ఠానం మాత్రం సాంబయ్య వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. పోటీ తీవ్రంగా ఉండటంతోపాటు ప్రత్యర్థులకు ధీటైన అభ్యర్థిని రంగంలోకి దించేందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం సుదీర్ఘ కసరత్తు చేసింది. ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులతో గాంధీభవన్‌లో పలుమార్లు సమావేశమై వారి అభిప్రాయాలు సేకరించగా, తాజాగా నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేల అభిప్రాయాలు సైతం సాంబయ్యకే అనుకూలంగా ఉన్నట్లు సమాచారం. అనేక సర్వే రిపోర్టులు, సామాజిక సమీకరణాలతో పాటు పలు అంశాలను తీవ్రంగా పరిశీలించి ఫైనల్ గా సాంబయ్య అభ్యర్థిత్వానికి హైకమాండ్ ఓకే చెప్పినట్లు సమాచారం.**

### రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం..

రెండు దశాబ్దాలుగా దొమ్మటి సాంబయ్య ప్రజా సేవలోనే కొనసాగుతున్నారు. ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారు. అన్నా అంటూ నేనున్నానంటూ ఆప్తులకు అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే నాలుగు పర్యాయాలు పాదయాత్రలు చేశారు. 2017లో రైతుల కోసం 39 రోజులు పాదయాత్ర చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎనిమిది రోజులు పాదయాత్ర నిర్వహించారు. గుండ్లవాగు తెగిపోతే పునర్నిర్మాణం కోసం ములుగు జిల్లా గోవిందరావుపేట నుంచి హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు.

### కాంగ్రెస్ అధికారం చేపట్టేందుకు కృషి..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారం చేపట్టేందుకు దొమ్మటి సాంబయ్య కష్టపడి పనిచేశారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపులోనూ కీలకంగా పనిచేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రల్లో అన్నీ తానై పాల్గొన్నారు. భారత్ జోడో యాత్రలో అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి నడిచారు. రాష్ట్రంలో పలుచోట్ల సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్ రెడ్డి బహిరంగ సభలు విజయవంత చేయడమే లక్ష్యంగా భారీ జనసమీకరణలో క్రియాశీలక పాత్ర పోషించారు.

### ఉద్యోగం వదిలి జనంలోకి..

పరకాల మండలం మల్లక్కపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి సాంబయ్య కేయూలో ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివారు. ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో 1984లో టీడీపీలో చేరారు. 1987లో జనరల్ స్థానంగా ఉన్న మల్లక్కపల్లి నుంచి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సృష్టించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఆతర్వాత రాజకీయం పక్కనబెట్టి 1989 లో ఎస్సైగా ఉద్యోగం పొంది గోదావరిఖని సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. 2004లో సీఐ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి స్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అదే సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నుంచి టీడీపీ అభ్యర్థిగా, 2009లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి పరాజయం పాలయ్యారు. 2014లో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. అనంతరం టీడీపీని వీడి రేవంత్‌రెడ్డితో కలిసి 2017 అక్టోబర్ 31న ఢిల్లీలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ నుంచి పోటీకి నేతలు ఆసక్తి చూపకపోవడంతో అధిష్టానం ఆదేశాల మేరకు బరిలో దిగిన సాంబయ్య అనూహ్యంగా టీఆర్ఎస్ గాలిలోనూ 2.62 లక్షల పైచిలుకు ఓట్లు సాధించారు. అప్పటి నుంచి రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా, కాంగ్రెస్‌కు విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు.

### కబడ్డీ క్రీడాకారుడిగా..

దొమ్మటి సాంబయ్య జాతీయ కబడ్డీ క్రీడాకారుడిగా ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడు. కాకతీయ యూనివర్సిటీకి రెండుసార్లు గోల్డ్ మెడల్ సాధించిపెట్టిన ఘనత ఆయనది. పోలీస్ అధికారిగా, జాతీయ కబడ్డీ క్రీడాకారుడిగా, రాజకీయ నాయకుడిగా సాంబయ్యకు కాంగ్రెస్‌లోనేగాక ప్రతిపక్ష పార్టీల్లోనూ మెండుగా అనుచరులు, అభిమానులు ఉండటంతో ఈ సారి ఆయన ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తే గెలుపు సునాయాసమే అనే మాటలు వినిపిస్తున్నాయి. ఈ విషయాలను కాంగ్రెస్ హైకమాండ్ పరిగణలోకి తీసుకొని తనకు సీటు కేటాయిస్తుందని దొమ్మటి సాంబయ్య ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### దొమ్మటి వైపే మొగ్గు ..

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న నేపథ్యంలో గెలుపు గుర్రాలపైనే ఆ పార్టీ హైకమాండ్ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక కోసం ఇటీవల కాంగ్రెస్ ఫ్లాష్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొమ్మటి పేరు టాప్‌లో ఉన్నట్లు సమాచారం. పార్లమెంట్ నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు కూడా దొమ్మటి సాంబయ్య వంటి నాయకులకే టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరడంతో ఆయనకు సీటు దక్కడం ఖాయమైనట్లేనని తెలుస్తోంది.

### ప్రొఫైల్..

పేరు : దొమ్మటి సాంబయ్య
తండ్రి పేరు : నర్సయ్య
పుట్టిన తేదీ : 20 ఆగస్ట్, 1962
కులం : మాదిగ
విద్యార్హతలు : ఎంఏ, పొలిటికల్ సైన్స్
కొడుకులు : ప్రసన్న కుమార్ (ఎంబీబీఎస్, ఎండీ)
సాయి కృష్ణ (సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఇన్ కెనడా )
కూతురు : మౌనిక (ఎంబీఏ, ఎల్ఎల్‌బీ)
అడ్రస్ : ఇంటి నెంబర్ 2-8-656, కామాక్షి టవర్, ప్లాట్ నెంబర్ 403, భవాని నగర్, హనుమకొండ
పుట్టిన స్థలం : మల్కపేట్, మండలం పరకాల, జిల్లా హనుమకొండ









అంగరంగ వైభవంగా

# నారసింహుడి కళ్యాణం

**పరవశించిన భక్తజనం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన కనుకుంట్ల వంశీయులు**

**మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

**కోటంచ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ**



**వరంగల్ వాయిస్, రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ కళ్యాణం కన్నులపండువగా సాగింది. బుధవారం రాత్రి ప్రత్యేక కళ్యాణ మండపంలో స్వామి వారిని, అమ్మవార్లను అధిష్టింపజేసి కళ్యాణ తంతు నిర్వహించారు. దీంతో కోటంచ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలతో స్వామి వారికి ద్వాజారోహణం, గరుడ ముద్ద పూజలు నిర్వహించగా గరుడ ముద్ద కోసం భక్తులు పోటాపోటినా ఎగబడ్డారు. లక్ష్మీ నరసింహ స్వామిని ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్ది అశ్వవాహనంపై ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి మాసంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా పురోహితులు బుచ్చమాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణం వైభవంగా జరిపించారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ-పద్మ దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే స్వామివారి అమ్మవార్లకు డప్పు చప్పులతో మంగళ వాయిద్యాలతో ప్రతి సంవత్సరం మాదిరిగానే సనాతన ధర్మం ఆనవాయితీ ప్రకారం జోగయ్యపల్లె వాస్తవ్యులైన కనుకుంట్ల వంశీయుల ఇంటి నుంచి ముత్యాల తలంబ్రాలు, పుస్తెలు, మట్టెలు, మంగళసూత్రం, పట్టు వస్త్రాలు దేవస్థాన కళ్యాణ మండపంలో సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ సాంబారి సమ్మరావు, వారి తనయులు సాయికుమార్, కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. రాత్రి మొదలైన కళ్యాణం రెండు గంటల పాటు నేత్రపర్వంగా సాగింది. కళ్యాణాన్ని స్పష్టంగా వీక్షించడానికి ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ స్పెషల్ లేజర్ లైటింగ్, స్పాట్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో కోటంచ ఆలయానికి సరికొత్త శోభ సంచరించుకుంది. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈవో బిల్లా శ్రీనివాస్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, గజవాహన ఉత్సవ కమిటీ చైర్మన్ కనుకుంట్ల విజయకుమార్, గజ వాహన వంశపారంపర్య కార్యనిర్వాహణ కర్తలు జోగయ్య పల్లె వాస్తవ్యులు కనుకుంట్ల దేవేందర్ రావు, సంతోష్ రావు, జోగేంద్ రావు, లక్ష్మీ నర్సింగరావు, ఆలయ సిబ్బంది రవి, శ్రావణ్, సుదర్శన్, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆలయ చైర్మన్లు, డైరెక్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఓటు బాణంతో..

సమరసతా భావాన్ని తట్టిలేపే
రైతు రాజ్యాన్ని సుస్థిరపర్చే
విద్యాసౌష్ఠవాన్ని ప్రామాణీకరించే
ప్రజారోగ్యాన్ని పదిలపరిచే
కార్మిక సంక్షేమ ఫలాలనందించే
శాస్త్రీయ జ్ఞాన భాండాగారాన్ని పంచే
దేశ సార్వభౌత్వాన్ని పరిరక్షించే
సుస్థిరపాలనకై కృషి చేసే
సైద్ధాంతిక సిద్ధాంతాలనమలు చేసే
రాజ్యాంగ విలువలను కాపాడగలిగే
దేశాభిమానాన్ని చాట గలిగే
న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే
శాంతి భద్రతలను కాపాడగలిగే
సభ్య దేశాలలో దేశకీర్తిని ఇనుమడింపజేసే
దేశ ఔన్నత్యాన్ని పతాక స్థాయికి చేర్చే
సర్వధర్మ సమభావనల భాగ్యాన్ని కోరుతూ
మహిళాభ్యుదయ భావాలకు ఊతమిస్తూ
యువత కలల సాకారానికై కృషిచేస్తూ
స్వర్ణభారత నిర్మాణానికై పథక రచనలు చేస్తూ
స్వార్థ రాజకీయాన్ని సమాధి చేస్తూ
స్వలాభాపేక్షను పాతర పెడుతూ
దేశపౌరుల అభిమాన నాయకుడై
రాజ్యాంగ నీతితో సుపరిపాలకుడై
ప్రజాకాంక్షలను పరిరక్షించగలిగే
అవినీతిని పాతర వేసే
నీతికి పట్టం కట్టే
నిస్వార్థ పాలకుణ్ణి సమర్థిస్తూ
పౌరునిగా ఓటు విలువను గ్రహించి
నా ఓటు బాణం సంధిస్తాను !
ప్రజాస్వామ్య భారతాన్ని బతికిస్తాను!




**పరాంకుశం రఘు నారాయణ**
గ్రామం: తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
సెల్ : 99597 49987

# ఎర్రకోటను ముట్టడిస్తాం

**చట్టసభల్లో బీసీ వాటా సాధిస్తాం..**

**బీసీ సంఘాల పిలుపు**

**400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి**

**పార్లమెంటు ఎన్నికల తర్వాత యాత్ర పునఃప్రారంభం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చట్టసభల్లో బీసీ వాటా సాధన కోసం ఢిల్లీలోని ఎర్రకోటను ముట్టడించాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. చట్టసభల్లో వాటా సాధన కోసం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్ పల్లి గ్రామం వీరుడు పండుగ సాయన్న వద్ద ఈ నెల ఒకటిన మొదలైన బీసీ మహా పాదయాత్ర బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న ఖిలాలో జరిగిన విరామ సభతో మధ్యంతరంగా ముగించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. పాదయాత్రకు నాయకత్వం వహించిన ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటా సాధన ఉద్యమంలో భాగంగా చట్టసభల్లో బీసీ వాటా సాధన కోసం 20 రోజుల పాటు 400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసామన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎండల్లో బీసీ వీరులను స్మరిస్తూ వారి స్థలాలను సందర్శించి వేలాది ప్రజలతో మమేకమై పాదయాత్ర కొనసాగించామన్నారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా పాదయాత్రకు విరామం ఇచ్చామని ప్రకటించారు. ఎన్నికల తర్వాత ఈ యాత్రను ఇదే సర్వాయి పాపన్న ఖిలాషాపూర్ నుంచి పునఃప్రారంభం చేసి లాల్ ఖిలా వరకు కొనసాగించి లక్షలాది ప్రజలను కదిలించి చట్టసభల్లో బీసీల వాటా సాధిస్తామన్నారు. ఈ విరామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం బీసీ మహా పాదయాత్ర సైనికులకు మేమెంటోలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, రఘునాథపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మేకల వరలక్ష్మి, రఘునాథపల్లి మాజీ జెడ్పీటీసీ రాంబాబు, మున్నూరు కాపు సంక్షేమ సంఘం సర్దార్ పుట్టం పురుషోత్తం, ఖిలాషాపురం సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు పాలడుగు శ్రీనివాస్, అశోక్ యాదవ్, ఎలిషాల దత్తాత్రేయ, బి.సి జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాం యాదవ్, బి.సి కులాల ఐక్య వేదిక, రాష్ట్ర నాయకులు బనుక సిద్దిరాజ్ యాదవ్, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు వాసు కె యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు, ఆర్ టి సి బి.సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బి.సి కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు మహేష్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సర్వాయి పాపన్న సేన నాయకులు పంజాల శ్రావణ్ కుమార్, న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, ఎగ్గడి సుందర్ రామ్, బి.సి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలూరు రామకృష్ణ, నవసంఘర్షన సమితి అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎం.బి.సి రాష్ట్ర మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చెరిగల్ సర్పంచ్ సారంగపాని, కోదాడ పి ఎ సి ఎస్ ఛైర్మన్ ఆవుల రామారావు, ఖిలాఘన్పూర్ సర్పంచ్ కె వెంకటరమణ, ఎం.బి.సి వాణి ఎడిటర్ బెక్కం వెంకట్, సంచారజాతుల జాక్ నాయకులు పాండు వంశరాజుల, వివిధ నాయకులు గుమ్మడి రాజుల సాంబన్న, కమ్మగాని వెంకటేష్, మేకల నరేందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సంరక్ష ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గ జంక్షన్, ఓ సిటీ రోడ్ జంక్షన్ లో సంరక్ష్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 8నుంచి 11 గంటల వరకు ఉచిత డయాబెటిక్ క్యాంప్ నిర్వహించారు. సంరక్ష హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, ప్రముఖ డయాబెటిస్ స్పెషలిస్ట్, సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్, డాక్టర్ పర్వీన్ మినాజ్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిభిరంలో 132 మందికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. అందులో 45 మందికి మధుమేహం, రక్తపోటు ఉన్నట్లు గుర్తించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు స్పెషలిస్ట్ డాక్టర్లు మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు షుగర్ టెస్ట్ రెగ్యులర్ గా చేయంచుకోవాలన్నారు. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల వలన మధుమేహ వ్యాధుల బారిన పడే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుందన్నారు. సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ క్యాంప్ లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com